# ఇల్లందు ఏరియా బి.సి.,ఓ.బి.సి. సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన బ్రాంచ్ కమిటీని ఎన్నిక



ఇల్లందు,ఎన్ 45 న్యూస్ టౌన్ సాక్షి శ్రీ( జహీర్)బిసి , ఓబిసి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా వారు నూతన బ్రాంచ్ కమిటీని, సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.ి ఇల్లందు ఏరియా బిసి ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ క్రింది వారిని ఎన్నుకోవడం జరిగింది.పి. పూర్ణచందర్, ఎస్ ఓ యం/ జెకె5 ఓ సి ః ఉపాధ్యక్షుడు,. బి.కె. సాంబయ్య, సీనియర్ సెక్యూరిటీ గార్డ్ఏరియా కార్యదర్శి, పి. పవన్ కుమార్, డిప్యూటీ ఎస్ ఈ/ ఏ డబ్ల్యు ఎస్ఏరియా కార్యదర్శి, ఎ జి శివప్రసాద్, అదనపు ఎంజీఆర్/ జెకె 5 ఓ సిఏరియా కార్యదర్శి, ఎండి అన్వర్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్, అసిస్టెంట్. సెక్రటరీ, గుగ్గిల్ల యాదగిరి, సీనియర్ అసిస్టెంట్, / జిఎం ఆఫీసు బ్రాంచ్ సెక్రటరీ, లీలా కృష్ణ, కే ఓ సి- జాయింట్ సెక్రటరీ, సిహెచ్. రామలింగేశ్వర్ రావు, ఎలెక్/ ఏ డబ్ల్యు ఎస్ఆర్గనైజింగ్ సెక్రటరీ,. పి. మాధవరావు, జెకె 5 ఓ సి ఈపి ఆపరేటర్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,. సదానాల శ్రీనివాస్, సీనియర్ సీనియర్ సెక్యూరిటీ గార్డ్, ట్రెజరర్,. కె. సత్యనారాయణ, హెచ్ ఓ ఎం కె ఓ సి- అసిస్టెంట్ సెక్రటరీ,. కె. నరేష్, వార్డ్ అసిస్టెంట్/ఏరియా హాస్పిటల్ జాయింట్ సెక్రటరీ, జి . ఆనంద్, జెకె 5 ఓ సి ఆపరేటర్ అసిస్టెంట్ సెక్రటరీ పి. సత్యనారాయణ, - జెకె 5 ఓ సి ఈపి ఆపరేటర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,. ఈ. మౌనిక జూనియర్ అసిస్టెంట్/జిఎం ఆఫీస్ ః ఉమెన్స్ కో ఆర్డినేటర్, జక్కుల శ్రీనివాస్, ఎలెక్/ఎడబ్ల్యుఎస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయిని సైధుల, సీనియర్ ఎక్యూరిటీ గార్డ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,. బయ్య వరప్రసాద్, హెడ్ చైన్ మ్యాన్/కెఓసిఎక్జి కాం సభ్యుడు. గున్నాల విజయ్, జనరల్ మాజ్/జిఎం ఆఫీస్ ఎక్జి కాం సభ్యుడు,.సి. వేణు, జనరల్ మజ్దూర్/జిఎం ఆఫీస్, ఎక్జి కాం సభ్యుడు.ఎన్. రాజశేఖర్, శాంప్లింగ్ మజ్దూర్, ఎక్జి కాం సభ్యుడుఈ కమిటీ ఎన్నుకున్నందుకు ప్రెసిడెంట్ నాగేశ్వరరావు జనరల్ సెక్రటరీ నల్లపూరి రమేష్ వారికి ధన్యవాదాలు తెలిపారు

# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు పుట్టినరోజు వేడుకలు



ఇల్లందు ఎన్ 45 న్యూస్ - ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసనసభ్యులు . కోరం కనకయ్య హాజరై రాంబాబు తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలు అందించారు. ప్రజా ప్రతినిధులు, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, పూణెం సురేందర్, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, డి శివకుమార్, శంకర్, రమేష్ గౌడ్, సప్పిడి ప్రవీణ్, చీమల బక్కయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు



# అకాల వర్షాల వలన పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలి.

## -ఏఐకేఎంఎస్ డిమాండ్.




బయ్యారం, ఎన్ 45 న్యూస్ గత మూడు రోజులుగా అకాల వర్షాలు. భారీ గాలి దుమ్ముల వలన జిల్లాలో అనేక చోట్ల వరి.మొక్కజొన్న మిర్చి. మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారు నష్టపోయిన పంటలను అఖిల భారత రైతు కూలీ సంఘం బయ్యారం మండల కార్యవర్గప్రతినిధిబృందం.ఈరోజు బాలాజీ పేట గ్రామపంచాయతీలో నష్టపోయిన పంటలు వరి.మొక్కజొన్న.మామిడి. మిర్చి పంటలను పరిశీలించటం జరిగింది.పంటలు నష్టపోయిన రైతులతో వివరాలను తెలుసుకొనిఈ సందర్భంగాఅఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అతివృష్టి. అనావృష్టి చీడపీడనల వలన రైతాంగం పంటలను నష్టపోతున్నారు రబీ పంట ద్వారానైనా కొంత జీవనోపాధి కలుగుతుందని ఆశించిన రైతాంగానికి ఈ అకాల వర్షాలు. భారీ గాలి దుమ్ముల వలన వరి.మొక్కజొన్న.మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మిర్చి తడవడం వలన ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న మిర్చి రేటు తడిసిపోవడం వలన ఇంకా నష్టపోయే ప్రమాదం వాటిల్లింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా కూడా రైతాంగం పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. రైతులు అప్పులుతెచ్చి పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు చేతికందే సమయంలో వర్షాలు గాలి దుమ్ముల వలన పంటలు నష్టపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం రైతే దేశానికి వెన్నుముకని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి. పంటల బీమా పథకాన్ని కూడా నష్టపోయిన రైతాంగానికి వర్తింపచేసి అమలు చేయడం లేదు.పంటలకు కనీసనష్టపరిహారాన్ని కూడా ఇవ్వడం లేదు అరకొరగా పండిన పంటలకు కూడా కనీస మద్దతు ధర లేక రైతులు తీవ్రంగానష్టపోతు అప్పుల పాలై ఆత్మహత్యల పర్వం కొనసాగుతుంది.ఈ దిస్థితికి ప్రభుత్వాలు.పాలకులే కారణమని రైతాంగం సంవత్సరాల తరబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలని నష్టపోయిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా ద్వారా నష్టపరిహారం అందించాలని. రైతులకు రుణ విముక్తి చట్టం చేయాలని రైతాంగం పోరాడుతుంటే కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం రైతాంగ సమస్యల్ని ఏ ఒక్కటి కూడా పరిష్కరించ కుండ రైతాంగ ఉద్యమాల్ని అంచివేస్తూ లాటీలతో. తూటాలతో. నిర్బంధాలతో అణిచివేస్తున్నారని అన్నారు. రైతే దేశానికి వెన్నుముక రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పిన మాటలు బూటకమని తేలిపోయిందని అన్నారు. తక్షణమే నష్టమైన పంటలను సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతినిధి బృందంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న .జిల్లా నాయకులు రామచంద్ర మురళి గుండెబోయిన లింగమల్లు.నరాల ఐలయ్య.వల్లాల బిక్షం నిమ్మర బోయిన మల్లేశం. ఎర్రమళ్ళ పెద్ద వెంకన్న ఈడబోయిన వీరభద్రం కట్ల ఎర్రయ్య.ఎలగందుల సీతయ్య కొత్త సీత తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్రవాహనాన్ని ఢీకోట్టిన కారు..వ్యక్తి మృతి.

## -కేసు నమోదు చేసిన ఎస్ఐ తిరుపతి.



బయ్యారం, ఎన్ 45 న్యూస్-బయ్యారం మండలం నామలపాడు గ్రామ సమీపంలో బుధవారం సారపాక నుండి తన గ్రామం గూడూరు వెళ్తున్న సోక్కం నాగేశ్వరరావు (43) తన ద్విచక్ర వాహనంపై భార్య సునీత కొడుకు ప్రజ్వల్ ను తీసుకొని గూడూరు వెళుతుండగా నామలపాడు గ్రామ సమీపంలో మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు వెళ్తున్న కారు అతివేగంతో నిర్లక్ష్యంతో వచ్చి నాగేశ్వరావు బైక్ నీ ఢీకొట్టడంతో తీవ్ర గాయలతో మహబూబాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య సునీత, కూమారుడు ప్రజ్వల్ ఇద్దరు కూడా తీవ్ర గాయలతో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు.మృతుడి మామ చిన్న రామయ్య ఫిర్యాదు మేరకు అతివేగంతో కారు నడిపి వ్యక్తి మరణానికి కారణమైన కార్ డ్రైవర్ కారేపల్లికి చెందిన గుగ్గిల రామయ్య పై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతుల నిర్వహణ



ఇల్లందుఎన్ 45 న్యూస్- ఇల్లందు ఏరియా లో 2025 విద్యా సంవత్సరం లో పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి కాలరీస్ ఏడెడ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 10 వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నటు తెలిపారు. ఈ శిక్షణను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల హెడ్మాస్టర్ ను సంప్రదించగలరని తెలిపారు.